క్లుప్తంగా

ప్రజా రక్షణే పోలీసుల లక్ష్యం



ఎస్‌ఐ నరేష్‌కు మొక్క అందజేస్తున్న నూతనంగా విధుల్లో చేరిన సిబ్బంది

గరిడేపల్లి : ప్రజా రక్షణే లక్ష్యంగా ప్రతిఒక్క పోలీస్ బాధ్యతతో పనిచేయాలని ఎస్‌ఐ చలిగంటి నరేష్ కోరారు. సోమవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎనిమిది మంది సిబ్బంది విధుల్లో చేరిన సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేసి మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తూ విధి నిర్వహణలో మంచి పేరు సంపాదించాలని ఆయన అన్నారు.

నేడు వరి నారుమడి యాజమాన్యంపై అవగాహన

నడిగూడెం : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి నారుమడి యాజమాన్యంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్‌సోమవారం విలేకరులకు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు సాయం చేయడంలోనే సంతృప్తి



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ : పేదలకు సాయం అందించడంలోనే సంతృప్తి ఉంటుందని ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీలక్ష్మీ థియేటర్, ఆంజనేయస్వామి ఆలయ ప్రాంతాల్లో గుడిసెలలో నివాసం ఉంటున్న 50 పేద కుటుంబాలకు రూ.10 వేల విలువైన దుప్పట్లను సోమవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. దుప్పట్ల పంపిణీకి సొసైటీ సభ్యులు సీఐ జాకీర్ హుస్సేన్ రూ.5వేలు, టీచర్ పల్నాటి కృష్ణారెడ్డి రూ.3 వేలు లెక్చరర్ గద్దదాసు నరేష్ రూ.2వే అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చంద్రశేఖర్, పి.శివశంకర్, ఆర్.శ్రీనివాస్, వి.కృష్ణ, కె.సంపత్‌కుమార్, డి.రమేష్, పి.శ్రీకాంత్, సీహెచ్.రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

వీవీఎం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



మెడల్స్, సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో హెచ్‌ఎం కుసుమ

హుజూర్‌నగర్ : పట్టణంలోని వీవీఎం స్కూల్‌లో సెప్టెంబర్‌లో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో నిర్వహించిన ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో వీవీఎం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం సిస్టర్ కుసుమ తెలిపారు. 8వ తరగతి విద్యార్థి సుహాస్ స్కూల్ టాపర్‌గా నిలవగా మరో 10 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించగా, పలువురు విద్యార్థులు మెరిట్ సర్టిఫికేట్లు సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, ఫరీనా, నగేష్, జనార్దన్, శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తబిత తదితరులు పాల్గొన్నారు.

పశు శస్త్ర చికిత్స వైద్యుడిగా నారాయణ రాథోడ్



బాధ్యతలు స్వీకరిస్తున్న నారాయణ రాథోడ్

పాలకవీడు : పశు శస్త్ర చికిత్స మండల వైద్యుడిగా నారాయణరాథోడ్ సోమవారం మండలంలోని జాన్‌పహాడ్ పశు వైద్యశాలలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. పశువులకు బలమైన గాయాలు, కొమ్ము, గర్భాశయ, శ్వాసనాళాలు తదితర సమస్యలకు శస్త్ర చికిత్స ద్వారా వాటి ఆరోగ్యాన్ని మెరుగు పరచవచ్చన్నారు. రైతులు జాన్‌పహాడ్ పశువైద్యశాలను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు ప్రణాళికతో ముందుకెళ్లాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు వై.ఉపేందర్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎండీఆర్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని చెప్పారు. ఒత్తిడిని అధిగమించడం, సెల్ ఫోన్‌తో చదువుకునే వారికి కలిగే నష్టాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భూపాల్ రెడ్డి, ఏఓ నర్సిరెడ్డి, భగత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించడమే ధ్యేయం

- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



అనంతగిరిలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి, తదితరులు

అనంతగిరి : రాష్ట్ర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అనంతగిరి మండల కేంద్రం నుంచి చనుపల్లి వరకు రూ.20 కోట్లతో 10.3 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు, అమీనాబాద్ నుంచి నడిగూడెం వరకు రూ.25 కోట్లతో 12.2 కిలో మీటర్ల మేర చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో మంజూరై శంకుస్థాపన చేయని అభివృద్ధి పనులకు కూడా త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందరరావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఈఈ సీతారామయ్య, ఆర్డీఓ సూర్యనారాయణ, డీఈ పవన్‌కుమార్, తహసీల్దార్ కె.హిమబిందు, ఎంపీడీఓ షేక్ సుష్మా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బాణోతు బా బునాయక్, గుర్రం వెంకటరెడ్డి, డేగ బాబు, ఈదుల కృష్ణయ్య, చుండూరి వెంకటేశ్వరరావు, కోణతం ఉమ, వేనేపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం మండల అభివృద్ధికి కృషిచేస్తా

నడిగూడెం : నడిగూడెం మండల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మునగాల మండలం బరాఖత్‌గూడెం నుంచి కృష్ణానగర్, నడిగూడెం మీదుగా కాగితరామచంద్రాపురం వరకు రోడ్లు భవనాల శాఖ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కాగిత రామచంద్రాపురంలో ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నడిగూడెం నుంచి అనంతగిరి మండలం శాంతినగర్ వరకు రూ.25 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు నడిగూడెంలో.. నడిగూడెం మండలం రత్నవరం నుంచి మునగాల మండలం ఆకుపాముల వరకు రూ.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రత్నవరంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కాగితరామచంద్రాపురం, నడిగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగూడెం మండలంలో చేపట్టిన రహదారుల పనులను అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యవంతంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన 1994 నుంచి నేటి వరకు కాగితరామచంద్రాపురం గ్రామంతో మంచి అనుబంధం ఉందన్నారు. అక్కడి ప్రజలు తనతో పాటు, ఎమ్మెల్యే పద్మావతిని గుండెల్లో పెట్టుకొని ఆమె గెలుపునకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సీహెచ్.సూర్యనారాయణ, ఆర్‌అండ్‌బీ శాఖ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఈఈ సీతారామయ్య, డీఈ పవన్‌కుమార్, జేఈ సత్యనారాయణ, రోడ్లు భవనాల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేదనాయకం విగ్రహానికి మంత్రి నివాళి

నడిగూడెం : మండలంలోని చాకిరాలకు చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాతాకుల వేదనాయకం (65) విగ్రహానికి మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే పద్మావతి, టీపీసీసీ డెలికేట్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి, కాగితరామచంద్రాపురం పీఏసీఎస్ చైర్మన్ రాజేష్, మధు, ఉషారాణి, తదితరులు ఉన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు ఘన స్వాగతం

మోతె : మండల కేంద్రంలో సోమవారం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి వైస్ చైర్మన్ ఈంగోతు నాగునాయక్, ఏఐయూడబ్ల్యూటీసీ- కేకేసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ దోసపాటి చిరంజీవి, హుస్సేన్‌బాద్ మాజీ సర్పంచ్ ఆరె ఆంధ్రారెడ్డి, రాంపురంతండా గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోతు బాలాజీ, మంచికంటి వెంకటరెడ్డి, దోసపాటి రవి, ధరావత్ నవీన్, దుర్గాప్రసాద్, రోహిత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం: డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్

ఉత్తమ్‌కు స్వాగతం పలికిన విద్యార్థులు

కోదాడ : నియోజకవర్గ పరిధిలోని మునగాల వద్ద ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన వర్గాల సంక్షేమ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొత్తపల్లి శోభారాణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం గ్రామానికి వచ్చిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పలువురు వినతిపత్రం అందజేశారు. 2004లో అప్పటి ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిందని, ఆ తర్వాత వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని మంత్రికి వివరించారు. సలీమ, పర్వీన సుల్తానా, మైబూబి, గుర్వమ్మ, వీరలక్ష్మి, సావిత్రమ్మ, ధనలక్ష్మి, యల్లయ్య, కోటయ్య, రంగమ్మ ఉన్నారు.



మోతె : మంత్రి ఉత్తమ్‌కు గజమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



కోదాడ: మంత్రికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నడిగూడెం : చాకిరాలలో వేదనాయకం విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే, తదితరులు

అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మఠంపల్లి : మఠంపల్లి గ్రామ పంచాయతీలో గతంలో మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పాలకులు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, సమగ్ర విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మఠంపల్లి గ్రామ పంచాయతీ పాలకులుగా ఉన్న బీఆర్‌ఎస్ మండల నాయకులు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. మఠంపల్లి గ్రామ పంచాయతీకి ప్రజా అవసరాల నిమిత్తం స్థానిక పరిశ్రమ ఇచ్చిన వాటర్ ట్యాంకర్‌ను సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుడి భర్త ఆరోగ్యరెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డిలు నాలుగు ఏళ్లుగా మరొక పరిశ్రమకు లీజ్‌కు ఇచ్చి వచ్చిన నగదును పంచుకుని ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మహిళా సంఘాల కోసం స్థానిక సిమెంట్ పరిశ్రమ ఇచ్చిన రెండు గుంటల స్థలాన్ని మన్నెం శ్రీనివాసరెడ్డి కబ్జా చేశాడన్నారు. గ్రామ పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన ఫాగింగ్, డ్రిల్లింగ్ మిషన్లు కాజేశాడన్నారు. ఐదు ఏళ్ల తన పదవీ కాలంలో రూ.90 లక్షలు అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎంపీపీలు ముడావత్ కొండానాయక్, మల్లికంటి అంజమ్మబుచ్చయ్య, మాజీ సర్పంచ్‌లు కృపానందం, పిచ్చిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దైదారాయలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లూర్థుమారెడ్డి, అంతోనిరెడ్డి, దుర్గయ్యగౌడ్, అప్పారావు, రాములు, ఎల్లారెడ్డి, సక్రునాయక్, శౌరి, గోపయ్య, లింగయ్య, రవీందర్‌నాయక్, నాగునాయక్, హనుమంతుగౌడ్, కరీమ్, శ్రీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి వేడుకలు





నేరేడుచర్లలో శివుడికి అభిషేకం చేస్తున్న అర్చకుడు, పూజలో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల : పట్టణంతో పాటు మండలంలో పోలి పాడ్యమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే పుణ్య స్నానాలు ఆచరించి చెరువులు, కాలువల్లో దీపాలను వదిలారు. ఆలయాల్లో పూజలు చేశారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, సోమప్ప ఆలయంలో ప్రధాన పూజారి ఇరువంటి శ్రీనివాస్‌శాస్త్రి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, చిత్తనూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి రక్త పరీక్షలు



పారిశుద్ధ్య కార్మికుల నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

నేరేడుచర్ల : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, తాళ్లూరి సాయిరాం, మేనేజర్ యాకుబ్, సిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉత్తమ్, పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం

కోదాడరూరల్ : కోదాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికే దక్కుతుందని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు రాయపుడి వెంకటనారాయణ అన్నారు. సోమవారం కోదాడ నియోజకవర్గంలో ఒక్క రోజే రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి ఉత్తమ్, పద్మావతి చిత్రపటానికి కోదాడలో ఆయన పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గరిడేపల్లి : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల ఆదర్శ పాఠశాల విద్యార్థులు సోమవారం గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ మృతి బాధాకరం



పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అక్కినేపల్లి రవి మాతృమూర్తి పార్వతమ్మ మృతి బాధాకరమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన పార్వతమ్మ దశదినకర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని పార్వతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి రవి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, ఉప్పుల జానకి రెడ్డి, రచ్చ సత్యనారాయణ, పార్టీ నాయకలు గన్నా నరిసింహారావు, కాలే సామియేలు, ఒరుగంటి రవి, రవి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులు, మానసిక వికలాంగులకు మండల కేంద్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు తన మేనకోడలు జస్విక పుట్టినరోజును పురస్కరించుకొని అన్నదానానికి అవసరమైన నిత్యావసర సరుకులతో పాటు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మేళ్లచెరువు మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి హారీష్- దీపక దంపతుల కుమారుడు దశరథ తేజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కంటు శ్రీనివాస్, కరుణాకర్, మమత ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగుట్టుకున్న వారి ఫోన్లు రికవరీ చేసి సోమవారం వారికి అందజేసినట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఫోన్లను గుర్తించి ఐదుగురికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా శివపార్వతుల శాంతి కల్యాణం



శివపార్వతుల శాంతి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు



స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వస్వామి ఆలయంలో సోమవారం శివపార్వతుల శాంతి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణం అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గుడి చుట్టూ కాగడాల వెలుతురులో ఊరేగింపు చేసి ఆలయ ప్రవేశం జరిపారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, ప్రముఖులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

సభ విజయవంతంపై హర్షం

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లో జరిగిన మాలల సింహగర్జన సభ విజయవంతం కావడం పట్ల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బెంజిమెన్, దయాకర్, రాములు, పున్నయ్య, అరుణ్, ఇరిమియా, కళ్యాణ్, సైదులు, ఏసురత్నం, ఇమ్మానియేల్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే



సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

నడిగూడెం : వైద్యశాఖ చేపట్టిన కుష్టు వ్యాధి గుర్తింపు సర్వేకు ప్రజలు సహకరించాలని హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి కోరారు. సోమవారం మండల కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కేజియా, సుదర్శన్ సింగ్, విజయ్‌కుమార్, వైద్య సిబ్బంది సుజాత, ఇందిర, రమాదేవి, మంజుల, విజయ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుల ఎన్నిక



వట్టెపు సైదులు



పాండునాయక్



అనంతప్రకాష్



యాకూబ్

మేళ్లచెరువు : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా ఆ పార్టీ మేళ్లచెరువు మండల కార్యదర్శి వట్టెపు సైదులు ఎన్నికయ్యారు. నవంబర్ 29, 30 ఈ నెల 1 న సూర్యాపేటలో జరిగిన పార్టీ జిల్లా మూడవ మహాసభలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పేదల సమస్యలు పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

మఠంపల్లి : మండలంలోని భీమ్లాతండాకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు భూక్యా పాండు నాయక్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సూర్యాపేటలో జరిగిన సీపీఎం జిల్లా 3వ మహాసభలలో తనను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేస్తానని తెలిపారు.

పాలకవీడు : సీపీఎం సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యుడిగా పాలకవీడు మండలానికి చెందిన కందగట్ల అనంతప్రకాష్ ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేటలో జరిగిన సీపీఎం జిల్లా మహాసభల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం అనంతప్రకాష్ స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30 ఏళ్ల పాటు వివిధ పదవులు చేపట్టిన తనను పార్టీ గుర్తించి గుర్తింపు ఈ బాధ్యత అప్పగించడం సంతోషకరమన్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

గరిడేపల్లి : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎస్‌కే యాకూబ్ ఎన్నికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఎం జిల్లా మూడో మహాసభల్లో ఆయనను ఎన్నుకున్నట్లు సోమవారం ఆయన విలేకరులకు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతానన్నారు.

కొనసాగుతున్న మాలధారులకు అన్నదానం



కోదాడరూరల్ : అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో ఉన్న అన్నప్రసాద వితరణ కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం అన్నదానానికి తాడువాయి శివారులోని శ్రీవేంకటేశ్వర రైస్ మిల్ యజమాని రాయిల సాయికుమార్ -శ్రావ్య దంపతులు, పాలబిందెల మల్లయ్య జ్ఞాపకార్థం కుమారుడు చిరంజీవి -సంతోషి దంపతులు(మునగాల), శిరపంగు కోటయ్య, బాణోతు విజయకుమార్(మునగాల) సహకరించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి తెలిపారు. గురుస్వాములు మహేష్, నవీన్, మాలధారులు పాల్గొన్నారు.

22వ రోజు అన్నదానం

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు 22వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సురేష్‌రెడ్డి -హైమావతి దంపతులు అన్నదానం ఏర్పాటు చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

- 5 కిలోమీటర్లకు రూ. 10 కోట్ల నిధులు
- వారం రోజులుగా కొనసాగుతున్న కంకర పరిచే పనులు
- నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలంటున్న ప్రజలు



మునగాలలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు

మునగాల : మండల కేంద్రం నుంచి గణపవరం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మునగాల, గణపవరం గ్రామాల్లో వరకు గతంలో మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు గత వారం రోజులుగా ముమ్మరంగా సాగుతున్నాయి. మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి గణపవరం వరకు 4.6 కి.మీ, గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో 400 మీటర్లు కలుపుకొని ఐదు కి.మీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం గతంలో రూ.పదికోట్లు మంజూరు చేసింది. దీంతో మునగాల గ్రామపంచాయతీ పరిధిలో 700 మీటర్లు, గణపవరం గ్రామపంచాయతీ పరిధిలో 700 మీటర్ల మేర సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. 21 అడుగుల వెడల్పుతో సీసీరోడ్డు నిర్మాణంలో భాగంగా రెండు వైపులా మీటరు చొప్పున మార్జిన్ ఏర్పాటు చేసే పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రోడ్డును తవ్వి కంకర పరచి చదును చేస్తున్నారు. రోడ్డు పనులు చేపడుతుండంతో మండల కేంద్రంలో గత మూడు రోజులుగా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో పలువురు వ్యాపారస్తులు తమ వ్యాపారాలకు ఇబ్బందిగా ఉందని ఆందోళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరతున్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మునగాల, గణపవరం గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలి. సీసీ రోడ్డుకు ఇరుపక్కల ఏర్పాటు చేసే మార్జిన్‌కు మట్టిపోసి చదును చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలి.

– చింతకాయల నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు, మునగాల

రెండు నెలల్లో రోడ్డు పనులు పూర్తవుతాయి



మండల కేంద్రం నుంచి గణపవరం గ్రామం వరకు రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం రెండు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రెండు నెలల్లో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణపు పనులు పూర్తయి వినియోగంలోకి రానున్నాయి.

– బి.సత్యనారాయణ, ఆర్‌అండ్‌బీ ఏఈ, మునగాల